ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.6 కనిష్ఠం 17.8
కామారెడ్డి జిల్లా వార్తలు
5
ఆదివారం 10 నవంబరు 2024



టీపీటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

కామారెడ్డి టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా టీపీటీఎఫ్ జిల్లా కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సత్యనారాయణ, అధ్యక్షుడిగా అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా నళినిదేవి, శ్రీనివాస్, కే.శ్రీనివాస్, రాజశేఖర్, నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా లింగం, సెక్రెటరీలుగా లక్ష్మీ, విజయశ్రీ, నరేందర్‌ప్రసాద్, నరేందర్, శ్రీనివాస్, కృష్ణ రూప్‌సింగ్‌లతో కూడిన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.



కౌలాస్ కోట ముఖ చిత్రం

తరతరాల సంపద.. కౌలాస్ కోట

- పర్యవేక్షణ లేక ఆనవాళ్లను కోల్పోతున్న కౌలాస్ ఖిల్లా
- శిథిలావస్థకు చేరుతున్న అద్భుత శిల్పకళ సంపద
- కౌలాస్‌కోటపై పట్టింపులేని ప్రభుత్వం, పురావస్తుశాఖ
- గతంలో కోటలో నామ మాత్రపు పనులు చేపట్టిన అప్పటి ప్రభుత్వం
- పట్టించుకోని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు
- రిపబ్లిక్ డే వేడుకలను కోట పైనే నిర్వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే
- ప్రభుత్వం దృష్టి సారించాలంటూ పర్యాటకుల డిమాండ్

కామారెడ్డి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి)/పెద్దకొడప్‌గల్: కామారెడ్డి జిల్లా సరిహద్దులోని జుక్కల్ మండలంలోని కౌలాస్ కోటను ఆదరిస్తే పర్యాటకంగా ఎంతో పేరు వస్తుందని జిల్లా వాసులు అభిప్రాయపడుతున్నారు. చారిత్రక ఔన్నత్యాన్ని చాటిచెప్పే ఆనాటి కట్టడాలు పాలకుల పట్టింపులేనితనంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. కాకతీయుల పోరాటాలు, నిరంకుశ పాలనపై తిరుగుబాటుకు సజీవ సాక్ష్యంగా నిలిచిన కౌలాస్ కోట నేడు బోసి పోతోంది. కర్నాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో తెలంగాణలోకి ప్రవేశించే చారిత్రక ప్రాధాన్యం గల కౌలాస్‌కోట రోజు రోజుకూ అంతరించిపోతున్న ఆదరించే పాలకులు, అధికారులు కరువయ్యా రు. జుక్కల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన లక్ష్మీకాంతారావు రిపబ్లిక్ డే వేడుకలను కోటపైనే నిర్వహిస్తుండడంతో అభివృద్ధికి నోచుకుంటుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పురవస్తు కట్టడాలకు పునర్జీవం కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇటీవల లింగంపేట, భిక్కనూరులోని మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక స్థలంగా మార్చారు. కౌలాస్‌కోటపై కలెక్టర్ సైతం దృష్టిసారించి అభివృద్ధి చేయాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు. హైదారాబాద్ నుంచి 200 కిలోమీటర్ల దూరంలో కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలంలో గల కౌలాస్ గ్రామానికి పక్కన గల కౌలాస్‌నాలా వెంట సుమారు 300 ఎకరాల వైశ్యాలంలో బాలలగాట్ పర్వత పంక్తుల వెంట ప్రశాంత వాతావరణంలో 20 గజాల ఎత్తులో ఉండి 12 ప్రవేశ ద్వారాలతో కలిపి 52 బురుజులు ఉండేవి. ప్రాచీన కాలనా ఈ కోట ఉత్తర భారత రాజులకు దక్షిణ భారత రాజులకు మధ్య యుద్ధ కేంద్రంగా ఉపయోగపడేదని చరిత్ర చెబుతోంది. ఈ కోటలో ఎంతో అందమైన కట్టడాలైన బురుజులు, మందిరాలు, ఫిరంగులు, కొలనులు, శిల్పాలు, గుమ్మలు ఆయుధ, ధాన్యాగారాలతో పాటు శిల్పకల నైపుణ్యాన్ని పోలే మందిరాలు, మసీద్‌లు ఎక్కువగా ఉన్నాయి. పురవస్తు, పర్యాటక శాఖల నిర్లక్ష్యం కారణంగా రోజు రోజుకూ కౌలాస్‌కోట కల సంపద తగ్గిపోతుంది. కోటలోని గర్భగుడిల్లో పెద్ద ఎత్తున గుప్తా నిధి ఉందనే దురాశతో దుండగులు గతంలో దుర్గామాత, బాలాజీ, శ్రీరాముని ఆలయాల్లో రోజు తవ్వకాలు జరిపేవారు. దీంతో ఆ కోట ఆనవాళ్లను కోల్పోవాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కోట పునరుద్ధరణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ప్రధాన ముఖద్వారం వద్ద గల బురుజు


ప్రధాన ముఖద్వారం


ఏనుగుల బావి

కౌలాస్ కోట చరిత్ర

కాకతీయుల కాలంలో రాణి రుద్రమదేవి బోధన్, కౌలాస్, కర్నాటకలోని బీదర్ జిల్లాలోని ఖిల్లా ప్రాంతాలను జయించి తన కూడలికునిగా సోమనాథుడిని నియమించింది. కాకతీయుల్లో చివరి వాడైన ప్రతాప్ రుద్రుని ఆధీనంలోని ఈ ప్రాంతంపై 1744 ఢిల్లీ సుల్తాన్, అల్లావోద్దీన్ ఖిల్జీ సేనాధిపతి, మాలిక్ కపూర్‌లు దండెత్తి ఈ ప్రాంతాన్ని వశపర్చుకున్నాడు. ఢిల్లీ సుల్తాన్‌లు 1850 సంవత్సరంలో ఈ ప్రాంతాన్ని తన వశం చేసుకొని కౌలాస్‌ను సైనిక కేంద్రంగా మార్చాడు. అప్పటి నుంచి ఈ కేంద్రం సైనిక స్థావరంగాను నిలిచింది. అందుకే ఈ కోట బురుజులపై ఇనుప లోహాలతో చేసిన ఫిరంగులు అమర్చబడి ఉన్నాయి. రెండో ముఖ ద్వారం పక్కనే నేటి వరకు కన్పిస్తున్న 9 గజాల పొడువైన భారీ ఫిరాంగి ఉంది. అంతకు ముందు ఈ ప్రాంతాన్ని కాకతీయులు పరిపాలించినట్లు చరిత్ర చెబుతోంది. ఢిల్లీ సుల్తాన్ కూడా ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. 1344లో న్యాయంవాది జూడె కార్వారి సలహాపై జబీన్ కాలనీ వద్ద ఒక అపురూపమైన కట్టడం ఏర్పాటు చేయడం చేశారని చరిత్ర చెబుతోంది. 4వ రాజు గోవిందుని కాలంలో కౌలాస్ గొప్ప సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లింది. 1857లో జరిగిన సిపాయి తిరుగుబాటులో ఈ సామంత రాజులు పాలు పంచుకున్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా కౌలాస్ రాజయిన దీప్‌సింగ్ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన ఈ తిరుగుబాటులో పాల్గొన్నట్లు చరిత్ర చెబుతోంది. అప్పటి రాజు దీప్‌సింగ్ పిలుపు మేరకు నానా సాహెబ్ మెదక్ జిల్లా నారాయణ ఖేడ్ పట్వారీలు తిరుగుబాటు చేసినట్లు తెలుస్తోంది. కాకతీయుల కాలంలో మొగల్ రాజులు బ్రిటీష్ వారి కోరిక మేరకు కౌలాస్ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని పరిపాలించారు.

తాత్కాలిక మరమ్మతులతోనే సరిపెట్టిన గత ప్రభుత్వం

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి స్థానిక ఎమ్మెల్యే హన్మంత్‌షిండే కౌలాస్‌కోటను పర్యాటక ప్రాంతంగా మారుస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆచరణలో సాధ్యం కాకపోవడంతో హామీలకే పరిమతమయ్యాయి. గతంలో కౌలాస్ గ్రామాన్ని అప్పటి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్ దత్తత తీసుకున్నప్పటికీ నయా పైసా నిధులను కూడా కోట అభివృద్ధికి కేటాయించ లేక పోయారని ప్రజలు మండిపడుతున్నారు. ఇక ఇప్పటి వరకు కోటా గురించి పర్యాటక, పురావస్తుశాఖ అధికారులు సందర్శించకపోవడం

(మిగతా 8వ పేజీలో)


ఫిరంగి


బాలాజీ ఆలయ ముఖ ద్వారం


బందీఖానా

సైబర్ నేరాల పట్ల.. అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి
- బస్టాండ్‌ల వద్ద, బ్యాంకు వద్ద, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రజలకు పోలీసుల అవగాహన

నాగిరెడ్డిపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలపై జిల్లా పోలీసులు జిల్లాలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న దృష్ట్యా పోలీసులు ప్రజలకు, యువకులకు, రైతులను అప్రమత్తం చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను ఆసరా చేసుకుని వారిని మోసం చేస్తుండటంతో, సైబర్ నేరాల బారిన పడి చాలా మంది అమాయక ప్రజలు, యువకులు డబ్బులు కోల్పోయి మోస పోతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకున్న పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాలకు పోలీసులు వెళ్లి ఈ సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బస్టాండ్ సమీపంలోనూ, బ్యాంకుల సమీపంలోనూ, పోలీస్‌స్టేషన్‌ల వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు, ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అత్యధికంగా రైతులు ఉంటున్నందున సైబర్ నేరాలపై వడ్లు విక్రయించిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు వేస్తున్నందున సైబర్ నేరగాళ్లు ఏదో విధంగా రైతులను మోసం చేసి డబ్బులను కాజేసే అవకాశం ఉండటంతో పోలీసులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి రైతులకు అప్రమత్తం చేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ కాల్ చేసి తమ బ్యాంకు ఖాతా నెంబరు అడిగినా, ఓటీపీ అడిగినా ఏ మాత్రం ఎవరికి చెప్పకూడదని, సైబర్ నేరాల బారిన పడకూడదని సైబర్ నేరాల గురించి సైబర్ నేరాల బారిన పడిన వారి సంఘటనలను వివరిస్తూ పోలీసులు రైతులకు అవగాహన కల్పిస్తూ వారిని జాగృతం చేస్తున్నారు. నాగిరెడ్డిపేట మండలంలో స్థానిక ఎస్సై మల్లారెడ్డి, ఏఎస్సై ఉమేష్‌ల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై పాటు షీ టీమ్‌ల గురించి ప్రజలకు, రైతులకు, మహిళలకు వివరిస్తూ వారికి అవగాహన కల్పిస్తున్నారు.


గోపాల్‌పేట్ కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు


నాగిరెడ్డిపేట కస్తూర్బా పాఠశాలలో..

మహిళల భద్రత కోసం టీ- సేఫ్ యాప్

మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసుశాఖ ప్రత్యేక టీ - సేఫ్ యాప్‌ను రూపొందించింది. ప్రతీ మహిళ, విద్యార్థినులు తమ సెల్‌ఫోన్ నందు ఈ టీ- సేఫ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఇది మహిళలకు చాలా అత్యవసరమైందని షీ టీమ్ జిల్లా పోలీసు కళా బృందం సభ్యులు ప్రభాకర్, శేషారావులు పేర్కొంటున్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో, పాఠశాలల్లో జిల్లా పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ షీ టీమ్ గురించి, సైబర్ నేరాలపైన మహిళలకు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వేధింపుల గురించి వారికి అవగాహన కల్పిస్తున్నారు. మహిళల పట్ల విద్యార్థినుల పట్ల ఎల్లవేళలా షీ టీమ్ అందుబాటులో ఉంటుందని, ఎవరికి ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే షీ టీమ్‌కు కాల్ చేసి న్యాయం పొందాలని కోరుతున్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ నేరాల నుంచి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ప్రతీ మహిళా వద్ద, ప్రతీ విద్యార్థిని వద్ద షీ టీమ్ నెంబర్‌తో పాటు, సైబర్ నేరాల పట్ల టోల్‌ఫ్రీ నెంబర్ 1930 ఉండాలని ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని వారు కోరుతున్నారు. జిల్లాలో సైబర్ నేరాలపైన, షీ టీమ్ గురించి ప్రజలకు మహిళలకు జిల్లా పోలీసులు అవగాహన కల్పిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ వారిని చైతన్య పరుస్తున్నారు.

ఇంటింటి సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి!

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

కామారెడ్డి టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఇంటింటి సమగ్ర సర్వేలో వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాలతో కలిసి కలెక్టర్లతో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని వాటిని నివృత్తి చేస్తు ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు, కలెక్టర్‌ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు వస్తుంటాయని వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుసుకుని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలుపడకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాల ని సూచించారు. ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వామ్యులు అయ్యేలా ఆహ్వానించాలని తెలిపారు. సమ గ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజలు సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభావృద్ధికి కృషి చేయడానికి దోహదపడుతాయని తెలిపారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ పూర్తిచేసి ఎన్యూమరేషన్ బ్లాక్‌లో సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా పక్కాగా ఏ ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా పూర్తి సమాచారంతో సర్వే పూర్తి చేయాలని అన్నారు. సూపర్‌వైజర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, మండల ప్రత్యేకాధికారులు వారి మండలాల్లో పర్యటించి సర్వే కొనసాగుతున్న తీరును పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని మండల నివేదికలను జిల్లా కార్యాలయానికి అందించాలని తెలిపారు. సర్వే ప్రశ్నావళిలోని ప్రతీ వ్యక్తి సమాచారాన్ని సేకరించి ఆన్‌లైన్‌లో కంప్యూటరీకరణ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డీఓ లు రంగనాథ్‌రావు, ప్రభాకర్, సీపీఓ రాజారాం తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

7

సమస్యల వలయంలో ఆదర్శ పాఠశాల

- కళా విహీనంగా మారిన మల్లూర్ లోని అమ్మ ఆదర్శ పాఠశాల
- అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు
- కేవలం రూ.90 వేలతోనే పనులు
- మూత్రశాలలు, మరుగుదొడ్లపై రేకులను తొలగించి స్లాబ్ నిర్మాణం



యువత భవిష్యత్తుతో పాటు భద్రత గురించి ఆలోచించాలి : కలెక్టర్

కామారెడ్డి టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): యువత భవిష్యత్తుతో పాటు భద్రత గురించి ఆలోచించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్యగార్డెన్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో పబ్లిక్ సెఫ్టీ అంబాసిడర్ అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఆరు అంశాలతో కూడిన పలు సేఫ్టీ క్లబ్‌లను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఇలాంటివి చేపట్టినప్పుడే చదువుకునే వయస్సు నుంచి అవలంభించకుంటే విద్యార్థిని, విద్యార్థులు మంచి నడవడికతో పాటు తన చుట్టుపక్కల వారిని కూడా అదే పద్ధతిలో నడవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. ఎవరైతే విద్యార్థులు అంబాసిడర్‌గా సెలక్షన్ అయినారో వాళ్ల అదృష్టవంతులుగా భావించి బాధ్యతాయుతంగా మెలిగి మీ కళాశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా పని చేయాలని తెలిపారు. అంతకుముందు ఎస్పీ సింధూశర్మ మాట్లాడుతూ విద్యార్థులను సేఫ్టీ అంబాసిడర్‌లుగా ఎంపిక చేసుకోవడానికి కారణం ఈ వయస్సులో సమాజానికి ఏదైన మంచి పని చేయాలని బలమైన ఆలోచనతో ఉంటారని అన్నారు. వారు చెప్పే మాటలు కూడా వాళ్ల తల్లిదండ్రులు, సమాజం ఎక్కువగా ఆకర్షితులకు లోనై ఉంటారని అందుకే వీరిని ఎంచుకున్నామని తెలిపారు. వీరి ద్వారా ఆరు సేఫ్టీ క్లబ్‌లు 1.సైబర్, 2.రోడ్‌సేఫ్టీ, 3.ఉమెన్ సేఫ్టీ,4.యాంటి ర్యాగింగ్, యాంటి డ్రగ్ కమిటీ, 5.సోషల్ రెస్పాన్సిబిలిటీ క్లబ్, 6.హెల్త్ అండ్ వెల్‌నెస్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో 6 గురు విద్యార్థులు, 4 గురు తల్లిదండ్రులు, 1 కళాశాల అధ్యాపకుడు ఉంటారని తెలిపారు. 21 కళాశాలల నుంచి సుమారు 1000కి పైగా నియమించడం జరిగిందని తెలిపారు.

18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

రామారెడ్డి: 18 ఏళ్లు నిండిన వారు ఓటరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. రామారెడ్డిలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ 79, 81లను పరిశీలించారు. ఈ సందర్భంగా శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అలాగే మార్పులు చేర్పులు కూడా చేసుకోవచ్చన్నారు. వీక్లీ మార్కెట్ ఏరియా కాలనీలో ఇంటింటి సమగ్ర సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్ల ప్రశ్నావళిలోని ప్రతీ అంశాన్ని నమోదు చేయాలని సూచించారు. ఇంటికీ అతికించిన స్టిక్కర్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజూ కనీసం 10 నుంచి 15ఏళ్ల సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్‌కు సూచించారు.

సమగ్ర కుటుంబ సర్వేపై ప్రజలు అపోహలు చెందొద్దు

● సర్వేకు ప్రజలందరూ సహకరించాలి ● సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి ● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ఆచన్‌పల్లిలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



ఎల్లారెడ్డిలో ఎన్యూమరేటర్లకు సర్వే పత్రాలు అందజేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,నవంబరు9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై ప్రజలు ఎలాంటి అపోహలు చెందవద్దని, సర్వేకు ప్రజలందరు సహకరించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బోధన్ మండలంలోని అమ్దాపూర్‌తో పాటు పట్టణంలోని 8,9,15,16వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమలేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్యూమలేటర్లు పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఏ ఒక్క నివాసం గృహం మినహాయించకుండా ప్రతీ ఇంటికి ఎన్యూమలేటర్లు సర్వే చేయాలన్నారు. పట్టణంలోని అన్ని వార్డులతో పాటు నియోజకవర్గంలోని నవీపేట, రెంజల్, ఎడపల్లి, సాలూర, బోధన్ మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీ రికార్డుల ఆధారంగా ఎన్యూమలేటర్లు ప్రతీ ఇంటికి సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా సర్వే నిర్వహించాలన్నారు. సమగ్ర కుటుంబ వివరాల సేకరణ సర్వే బృందానికి నిర్ణీత సమాచారం అందజేస్తూ ఇంటింటా కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల గణన సర్వే కోసం ఎన్యూమలేటర్లు వివరాలు సేకరిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కోసం ఈ సర్వేను ప్రారంభించినట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి సర్వే ఎంతో దోహదపడుతుందన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక ఉపయోగాల కోసం ఈ సర్వే మేలు చేస్తుందన్నారు. సర్వేకు వచ్చే ఎన్యూమలేటర్లకు ప్రజలు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యరాము, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, తహసీల్దార్ విఠల్, కమిషనర్ వెంకట నారాయణ, పాషామొయినోద్దీన్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీవో రాజాగౌడ్

ఆర్మూర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. శనివారం ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఒక్కొక్క ఇంటికి ఎంత సమయం పడుతుంది, సర్వే చేయడంలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయా అని పంచాయతీకార్యదర్శి హారికను అడిగితెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి వివరాలను సేకరించి పొందుపర్చాలని ఆర్డీవో సూచించారు. ఆర్డీవో వెంట మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, అధికా రులు ఉన్నారు.

● సమన్యాయం కోసమే సమాగ్ర సర్వే

ఆర్మూర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేతో ప్రజలందరికి సమన్యాయం జరుగుతుందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును పరిశీలించారు. ఈ సర్వే ద్వారా సమగ్ర కుటుంబం, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కులగణన వివరాలతో కూడిన పొందుపర్చిన సమగ్ర సర్వే బుక్‌లెట్‌పై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్యశ్రీనివాస్, వైస్‌ఛైర్మన్ షేక్‌మున్న, మున్సిపల్ కమిషనర్ రాజు, సాయి బాబాగౌడ్, కౌన్సిలర్‌లు కొంతం మంజుల, వనంశేఖర్, బాగ్యలక్ష్మి, మాజీవైస్ చైర్మన్ లింగాగౌడ్, ఎస్‌కె.బబ్లు, అధికారులు పాల్గొన్నారు.

● సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే సహకరించాలి

వేల్పూర్:రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుల గణన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎంపీడీవో బాలకిషన్ సూచించారు. శనివారం మోతె, పచ్చలనడ్కుడ గ్రామాలలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే ఆయన పరిశీలించారు.సర్వే కోసం ఇంటికి వచ్చే ఎన్యు మారేటర్‌లకు వారి అడిగే ప్రశ్నాలకు పూర్తిస్థాయిలో వివరాలు తెలపాలన్నా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమారేటర్‌లు, ఉన్నారు.

కుటుంబ సర్వేకు మండల ప్రజలు సహకరించాలి

● మండల అభివృద్ధి అధికారి శంకర్

ఎడపల్లి: ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటీ కుటుంబ సర్వేకు మండల ప్రజలు తమవంతు సహకారం అందించాలని మండల అభివృద్ధి అధికారి శంకర్ అన్నారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో ఇంటింటీ కుటుంబ సర్వే చేపడుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి పంచాయతీ కార్యదర్శి నాగరాజుగౌడ్, తదితరులు ఉన్నారు.

కమ్మర్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కమ్మర్‌పల్లి మండలం లోని గ్రామాలలో కొనసాగుతోంది. ఈ మేరకు ఆయా గ్రామాలకు నియమించబడిన ఎన్యూమరేటర్లు సంబంధిత అధికారులు, నాయకులు సంయుక్తంగా శనివారం ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. సర్వేను తీరును మండల తహసీల్దార్ ఎంఅంజనేయులు, ఎంపీడీవో రాజాశ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

● పకడ్బందీగా సర్వే చేయాలి

ధర్పల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి):పకడ్బంధీగా సర్వే చేయాలని ఇన్యూమరేటర్లకు ఎండివో బాలకృష్ణ సూచించారు. శనివారం మండలంలో జరుగుతున్న సర్వేను ఆయన గోవింద్‌పల్లిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారాన్ని పొందుపర్చాలని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే ప్రారంభమైందని మండల ప్రజలు సర్వేకు సహకరించాలని సూచించారు.

సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగద్దు: మండల స్పెషల్ ఆఫీస్

డిచ్‌పల్లి: ప్రభుత్వం ఎంతో మహోన్నత ఆశయంతో చేపట్టిన సమగ్ర కులగణన సర్వేలో ప్రతి కుటుంబాన్ని ఎలాంటి తప్పిదాలు లేకుండా కుటంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని మండల ప్రత్యేక అధికారి యోహన్, తహసీల్దార్ ప్రభాకర్ లు ఆదేశించారు. శనివారం బీబీపూర్ గ్రామంలో సర్వే వివరాలను తనిఖీ చేసి ఎన్యూ మలేటర్‌ల పనితీరును పరిశీలించారు. ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిం చాలని వారు ఎన్యుమలేటర్ లను ఆదేశించారు. వీరి వెంట ఎంపీడీవో రవీందర్, ఆర్ఐ సంతోశ్ ఉన్నారు.

● కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నాగిరెడ్డిపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మండలంలోని పకడ్బంధీగా నిర్వహించాలని స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి ఎన్యూమరేటర్లను కోరారు. ఆయన శనివారం మండలంలోని గోపాల్‌పేట్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ప్రతి ఇంటింటికి తిరిగి కుటుంబాల సర్వేను నిర్వహించాలని ఆయన కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కుటుంబ సర్వే ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. ఇది వరకు మండలంలో 9,145 కుటుంబాలున్నట్లు గుర్తించగా, మండలంలో మూడు రోజుల పాటు జరిగిన కుటుంబాల గుర్తింపు సర్వే ద్వారా మండలంలో మొత్తం 10,076 కుటుంబాలున్నట్లు గుర్తించామన్నారు. మండలంలో అన్ని ఎన్యూమరేటర్ బ్లాక్‌లలో సర్వే ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.

● ఇంటింటి సర్వే పరిశీలించిన అధికారులు

మద్నూర్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఉమ్మడి మద్నూర్ మండలంలో కొనసాగుతుంది. శనివారం సర్వేను మద్నూర్ మండల తహసీల్దార్ ఎం.డి. ముజీబ్, ఎంపీడీవో రాణిలు పరిశీలించారు. సర్వే వల్ల వస్తున్న సమస్యలు, ప్రజల స్పందనను సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సర్వేలో పాల్గొనాలని కోరారు. సర్వే వలన రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల ఆర్థిక, సామాజిక అంశాలను అధ్యయనం చేసి ప్రజలకుమేలు చేయాలని సంకల్పించినందున అందరూ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు సహకరించాలని కోరారు. సర్వే పరిశీలన కార్యక్రమంలో మండల గిర్దావర్ శంకర్, మద్నూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి సందీప్‌లు పాల్గొన్నారు.

● సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

భిక్కనూరు: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని భిక్కనూరు మండల ప్రత్యేక అధికారిణీ రజిత అన్నారు. శనివారం భిక్కనూరులో ప్రారంభమైన సర్వే కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిణీ మాట్లాడుతూ సర్వేలో బాగంగా అధికారులకు ప్రజలు సహకరించాలని, అధికారులు ప్రతి విషయాన్ని ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, ఆర్ఐ బాలయ్య, ఆయాగ్రాపంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

● సమగ్ర సర్వే ప్రక్రియ నిబద్ధతతో చేయాలి

లింగంపేట: ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక సమగ్ర సర్వే ప్రక్రియ నిబద్ధతతో ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని ఎంపీవో మలహరి అన్నారు. ఆయన శనివారం లింగంపేట మండలంలోని ముస్తాపూర్‌లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్లకు కుటుంబ సభ్యులు పూర్తి సమాచారాన్ని అందించి సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

● ఎన్యూమరేటర్లకు సర్వే పత్రాలు అందజేసిన మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల పరిధిలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన సర్వే పత్రాలను ఎన్యూమరేటర్లకు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కమిషనర్ శ్రీహరి రాజు అందజేశారు. సమగ్ర కుటుంబ సర్వే ఇంటింటికి తిరిగి ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, నునుగొండ శ్రీనివాస్, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రకాష్ ఎన్యూమరేటర్లకు సర్వే పత్రాలను అందజేశారు. కుటుంబ సభ్యుల వివరాలు జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు.

● సర్వేలో ప్రజలందరిని భాగస్వాములు చేయండి

పెద్ద కొడప్‌గల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక, సామాజిక, కులగణన సర్వేలో ప్రజలను భాగసామలు చేయాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ అధికారులకు సూచించారు, పెద్ద కొడప్‌గల్ గ్రామంలో శనివారం చేపట్టిన సర్వేతీరును ఎంపీడీవోతో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఆయా గ్రామాలలో సర్వేకు అర్హులైన వారి ఇండ్లకు స్టిక్కర్ వేయడం జరిగిందని. ఇంక ఎవరి ఇంటికైనా స్టిక్కర్ వేయకపోతే సంబందిత గ్రామ పంచాయితీ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. సర్వే సిబ్బంది ఇక నుండి గ్రామాలలో ఇంటికి తిరుగుతూ వివరాలు సేకరిస్తారని, ప్రజలు సర్వేకు సహకరించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని వివిధ గ్రామాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగుతుంది. మండలంలోని నాగేపూర్‌లో జరిగిన సర్వేను శనివారం మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్ పరిశీలించారు. సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ, ఎంపీడీవో నాగనాథ్, ఎంపీవో రామకృష్ణ, తదితరులున్నారు.

సమగ్ర సర్వే విజయవంతం చేయాలి

మాక్లూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఆర్డీవో రాజేంద్రకుమార్ కోరారు. శనివారం మండలంలోని అమ్రాద్ గ్రామంలో సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు ఇంటింటికి తిరుగుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ



ఏర్గట్ల పోలింగ్ బూత్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్ శ్రీలత

ఏర్గట్ల, నవంబరు 9(ఆంధ్రజ్యోతి):ఓటర్ల జాబిత ప్రత్యేక సవరణ లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లలో ఫా రం 6,ఫారం7, ఫారం 8 దరఖాస్తులను తహసీల్దార్ శ్రీలత స్వీక రిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ శని, ఆదివారాల్లో ప్ర త్యేక ఓటరు నమోదు నిర్వస్తున్నామని, జనవరి 1 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత, కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందు కు, సవరణకు, వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలిపేం దుకు బూత్ లెవల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారన్నారు. ఇట్టి అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సదానంద్, సీనియర్ అసిస్టెంట్, బీఎల్ వోలు వెంకటేష్‌లు పాల్గొన్నారు.

18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు..

నవీపేట: 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులందరు ఓటు హక్కు కోసం తమ పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వెంకట రమణ కోరారు. శనివారం నిర్వహించిన ప్రత్యేక ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని ఆయన మండలంలోని నాగేపూర్, రాంపూర్, ఫత్తేనగర్‌లలో పరిశీలించారు. 01-01-2025సంవత్సరం నాటికి 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులందరు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

కోటగిరి: కోటగిరి మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఓటరు జాబితాపై ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహించారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి, లింగాపూర్, ఎత్తొండ, ఎక్లాస్‌పూర్ గ్రామాలలో తహసీల్దార్ గంగాధర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. 2025 జనవరి 1నాటికి 18ఏళ్లు నిండే వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాలలో ఓటు హక్కు లేని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ హుస్సేన్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పచ్చలనడ్కుడలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న నర్సారెడ్డి

వేల్పూర్, నవంబరు9(ఆంధ్రజ్యోతి):మండలంలోని పచ్చలనడ్కుడ, కొత్తపల్లి(ఎన్) గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. పచ్చలనడ్కుడకు చెందిన కొప్పుల సుకన్య, కొప్పుల లక్ష్మీ, కొత్తపలి(ఎన్)కు చెందిన గడ్డం నర్సవ్వలకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ వైస్‌చైర్మన్ టక్కరిగంగాధర్, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు లింగేశ్వర్, నాయకులు గంగ భూమన్న, నెహ్రూ, హాలిం, చేపూర్ మోహన్, మండల భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

గోవులను పూజించే సంస్కృతి భారతదేశంలోనే ఉంది

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



గోపూజ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి):గోవును పూజించే సంస్కృతి ఒక్క భారతదేశంలోనే ఉందని అంత గొప్పనైన సంస్కృతిలో మనం ఉన్నందుకు గర్వపడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శనివారం నగరంలోని గోపాల్ బాగ్ గోశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గోపాష్టమి మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల దేవతలకు నిలయమై ఉండే గో మాతను పూజించడం ప్రపంచంలోని భారతదేశంలో మాత్రమే ఆ సంస్కృతి ఉందని అన్నారు. హిందూ ధర్మంలో గోమాతను పూజించడం గోవును ఇంట్లో ఉంచుకోవడం గోవు ద్వారా వచ్చేటువంటి ఉత్పత్తులను స్వీకరించడం నాటి నుండి వస్తుందని అన్నారు. గోమాతను పూజించడం వల్ల ఎన్నో రోగాలు రావని తల్లిపాలతో సమానమే గోవు పాలు అని అన్నారు. గోవులు అనారోగ్యం, యాక్సిడెంట్లు అయినా తన ట్రస్ట్ ద్వారా వాహన సర్వీసు అం దించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌బాగ్ గోశాల కమిటీ అధ్యక్షుడు రామ్, కార్యదర్శి మాస్టర్ శంకర్, కమల్ ఇనాని, ధన్‌పాల్ శ్రీనివాస్, కైలాష్ బోయెంకర్, తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

రాష్ట్ర పర్యవేక్షణ అధికారి డాక్టర్ స్వామిరెడ్డి

జక్రాన్‌పల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు తప్పనిసరి వేయించాలని రాష్ట్ర పర్యవేక్షణ అధికారి డాక్టర్ స్వామిరెడ్డి అన్నారు. శనివారం జక్రాన్‌పల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పశువలకు గాలికుంట వ్యాధి నివారణ వేశారు. పశుసంవర్ధక శాఖకు చెందిన రికార్డులను ఆయన పరిశీలించారు. నివారణ టీకాలకు సంబంధించి మండలంలో చేపడుతున్న కార్యక్రమ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 128 ఆవులకు, 366గేదేలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ గంగధరయ్య, డాక్టర్ బస్వారెడ్డి, కిరణ్‌దేశ్‌పాండే, పశువైద్యాధికారిణి డాక్టర్ హర్షిత, జూనియర్ పశువైద్యాధికారిణి శశికళ, గోపాల మిత్రలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చిన్నాపూర్‌లో..

మాక్లూర్: మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేసినట్టు పశువైద్యాధికారిణి డాక్టర్ కిరణ్‌దేశ్‌పాండే, డాక్టర్ ఉమామాసాహెర్‌లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యా సిబ్బంది గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేయాలని రాస్తారోకో



నందిపేట కొత్త బస్టాండ్ ఎదుట ధర్నా చేస్తున్న శాపూర్ గ్రామస్థులు

నందిపేట, నవంబరు 9: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఏదుట శనివారం శాపూర్‌కు చెందిన కొమిరె సుధాకర్‌తో పాటు గ్రామస్తులు, మద్దతుదారులు రాస్తారోకో చేశారు. నిందితులు అందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 3న మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయం సమీపంలో బైక్, కారు డీకొట్టిన సంఘటనలో మధ్యవర్తిగా పోయిన తనపై సుమారు 25 మంది దాడి చేసి, పూర్తిగా గాయపరిచారని, కులం పేరుతో దూషించారని బాధితుడు సుధాకర్ తెలిపారు. ఈ విషయంలో నందిపేట పోలీసులకు 25 మందిపై పిర్యాదు చేయగా 18 మందిపై మాత్రమే కేసు నమోదు చేసినట్లు తెలిపారని పేర్కొన్నారు. వాస్తవానికి 9 మందిపై కేసు నమోదు చేశారని, వారిని కూడా ఇంత వరకు అరెస్ట్ చేయలేదని ఆరోపించారు. తనపై దాడి చేసిన అందరిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బీఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరె సుధాకర్ డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్మూర్ రూరల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి జోక్యం చేసుకొని విచారణ చేస్తున్నామని, రెండు, మూడు రోజుల వ్యవధి కావాలని కోరారు. దింతో ఆందోళన కారులు శాంతించి రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సింగడే పాండు, కామారెడ్డి అధ్యక్షులు ఈశ్వర్, బీఎస్‌పి, ఏవైఎస్ నాయకులు బోర్రోళ్ళ సురేష్, బొంత సురేష్, శ్రీను, మురళి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు తమ లక్ష్యం కోసం పాటుపడాలి

● సీనియర్ సివిల్‌జడ్జి నసీం సుల్తానా

ఆర్మూర్‌టౌన్, నవంబరు9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం పాటుపడాలని సీనియర్ సివిల్‌జడ్జి నసీం సుల్తానా సూచించారు. శనివారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అలాగే న్యాయ వ్యవస్థలోని చట్టాలతో పాటు పలు విషయాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంగామణి, న్యాయవాదులు జీజీరాం, మోహన్, సుకేష్ పాల్గొన్నారు.

తొర్లికొండలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచేఉ భక్తులు అధిక సంఖ్యలో కొండపైకి చేరుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకిని భక్తులు కొండపై చుట్టు ప్రదక్షిణ చేయించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు.

బాలోత్సవ కార్యక్రమానికి విద్యార్థులు తరలిరావాలి

డిచ్‌పల్లి,నవంబరు9(ఆంధ్రజ్యోతి): ఈ నెల 12,13 వ తేదిల్లో మోపాల్ శివారులో గల ప్రెసిడెన్సి పాఠశాలలో నిర్వహించే బాలోత్సవ్ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ కోరారు.

సలాబత్‌పూర్ వరకు ప్రభాత్‌భేరి

మద్నూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మద్నూర్ మండల కేంద్రం నుంచి భక్తులు శనివారం సలాబత్ పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి పాదయాత్రతో ప్రభాత్‌భేరిగా వెళ్లారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రభాత్‌భేరి గత నెల రోజుల నుంచి మద్నూర్‌లో ఉన్న అన్ని ఆలయాల దర్శనం చేసు కుంటున్నారు. మంగళ హారతులు చేస్తూ నిత్యం ప్రభాత్‌భేరి చేస్తూ వస్తున్నారు. అయితే శనివారం మద్నూర్ నుంచి మూడు కిలో మీటర్ల దూరంలో హనుమాన్ ఆలయం వరకు భక్తులు పాదయాత్రతో భక్తి భజన పాటలు పాడుతూ కాలినడకన వెళ్లారు. హనుమాన్ ఆలయంతో పాటు సరిహద్దులో ఉన్న శివాలయంలో కూడా హారతులు చేశారు. అనంతరం బాలాజీ మందిర్ ఆలయంలో మంగళ హారతులు, భక్తిశ్రద్ధలతో చేస్తున్నారు. భక్తిని చాటుకుంటుండటంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిని కలిసిన జిల్లానాయకులు



గోపిచంద్‌ను కలిసిన జిల్లా నాయకులు

కామారెడ్డిటౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లెల గోపిచంద్‌ను శనివారం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నిట్టు వేణుగోపాల్‌రావు, ప్రధానకార్యదర్శి సందీప్‌గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు ఆఫిలియేషన్ గుర్తింపు రావడం పట్ల రాష్ట్ర అధ్యక్షుని కృతజ్ఞతలు తెలిపామని అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముప్కాల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బొట్ల రవి కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.35వేల చెక్కును శనివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర విత్తనాభివృద్ధి శాఖ చైర్మన్ అన్వేష్‌రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, జిల్లా అధ్యక్షుడు మానాలమోహన్‌రెడ్డిలకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీల్‌కుమార్

ముప్కాల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలం రెంజర్ల గ్రామానికి చెకందిన మాజీ సర్పంచ్ గద్దల భూమేశ్వర్ తండ్రి ఎర్రన్న మృతి చెందగా శనివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించి సంతాపం తెలిపారు.

కల్దూర్‌లో గడ్డివాముల దహనం

కోటగిరి,నవంబరు9(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి రెండు గడ్డివాములు దహనమయ్యాయి. గ్రామానికి చెందిన గంగాధర్, హర్షవర్ధన్‌లకు చెందిన గడ్డివాములకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు బాధితులు తెలిపారు. ఈ ఘటనలో సుమారు 50వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొన్నారు.

ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరం కోసం దరఖాస్తుల ఆహ్వానం

కమ్మర్‌పల్లి, నవంబరు 9: (ఆంధ్రజ్యోతి) డాక్టర బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాల యంలో 2024-25 విద్యా సంవత్సరంనకుగాను నేరుగా ప్రవేశం పొందడానికి అసక్తిగల విద్యార్థులు దరకాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసకుల కేంద్రం మెట్‌పల్లి కో-ఆర్డినేటర్ బిల్లా రాజేందర్, సీనియర్ అకాడమిక్ కౌన్సిలర్ కడకుంట్ల దశరథం ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్మీడియట్ పాస్ లేదా అందుకు సమానమైన ఇంటర్మీడియట్ నేషనల్ స్కూల్, తెలంగాణ, ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ, పాలిటెక్నిక్ మూడు సంవత్సరాల కోర్సు, ఐటీఐ, డైరీవొకేషన్, ఓఏ, ఈఈటీ వంటి కోర్సులు పాసైన వారు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందుటకు అవకాశం ఉందన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీఆర్ట్స్, కంప్యూటర్ గ్రూప్‌లలో డిగ్రీమొదటి సంవత్సరం (ఇంగ్లీష్/తెలుగు మీడియం)లో ప్రవేశం పొందడానికి సంబంధిత ఫీజుల వివరాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత ఫీజులు మీసేవా ఆన్‌లైన్ సెంటర్లలలో చెల్లించివాటికి సంబంధించిన రశీదును, స్టడీ సర్టిఫికెట్‌లు రెండు సెట్ల జీరాక్స్ సంబంధిత అభ్యాసకుల కేంద్రంలో అందజేయాలన్నారు. డిగ్రీ రెండు, మూడో సంవత్సరం ఫీజుల చెల్లించడానికి ఈనెల 15 వరకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాలకోసం 7569841742 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

చికిత్స పొందుతూ మృతి

ఎడపల్లి, నవంబరు09(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన పల్లికొండ సాయిలు(41) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎడపల్లి గ్రామ శివారులోని బాలికల గురుకుల పాఠశాల ఎదురుగా బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై గురువారం మహారాష్ట్రకు చెందిన ఆర్టీసి బస్సు ఢీకొనగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవీపేట,నవంబరు9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నందిపేట రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివ పంచాయాతన శివాలయం విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు హజరుకావాలని కోరుతూ శనివారం ఆలయ కమిటీ సభ్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ నెల 17నుంచి 21వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు కొనసాగనున్నాయని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్ల ప్రవీణ్, ప్రసాద్, నర్సయ్య, గోపాల్, సంజీవ రెడ్డి తదితరులున్నారు.

హసాకొత్తూర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ

కమ్మర్‌పల్లి, నవంబరు 9: (ఆంధ్రజ్యోతి) మండలంలోని హసాకొత్తూర్‌లో శనివారం తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు కమ్మర్‌పల్లి ఎస్సై తెలిపారు. గ్రామానికి చెందిన నాయిని పురుషోత్తం శనివారం ఉదయం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి మోర్తాడ్ మండలం దోన్కల్ గ్రామానికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తాళంపగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిన 8 తులాల బంగారునగలు అపహరంచుకుపోయినట్లు తెలిపారు. బాధితుడి పిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి పరిశీలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

సమస్యల వలయంలో ఆదర్శ పాఠశాల!



● కూలిన మల్లూర్ హైస్కూల్ ప్రహరీ

● కళావిహీనంగా మారిన మల్లూర్‌లోని అమ్మ ఆదర్శ పాఠశాల ● అభివృద్ధి పనుల కోసం రూ.3.90 లక్షల నిధుల మంజూరు ● కేవలం రూ.90 వేలతోనే పనులు ● మూత్రశాలలు, మరుగుదొడ్లపై రేకులను తొలగించి స్లాబ్ నిర్మాణం ● అదనంగా విద్యార్థుల కోసం తాగునీటి సౌకర్యం ● కూలిన ప్రహరీ.. అయినా నిర్మాణం చేపట్టని అధికారులు ● పందులు, పశువుల స్వైరవిహారం.. రాత్రివేళ అక్కడే మకాం ● పాఠశాలలో 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు మొత్తం 135 మంది బాలబాలికలు ● ఇదీ మల్లూరు హైస్కూల్ పరి(దు)స్థితి!!

ఆంధ్రజ్యోతి పరిశీలన



● నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంకు

నిజాంసాగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాల కళావిహీనంగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని విద్యాభ్యాసం చేసే బాలబాలికలు, తల్లిదండ్రులు వాపోతున్నారు. నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యల వలయంలో కొట్టామిట్టాడుతోంది. ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు మొత్తం 135 మంది బాలబాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ.3 లక్షల 90 వేలు మంజూరయ్యాయి. ఈ నిధుల్లో నుంచి కేవలం రూ.90 వేలతో మరుగుదొడ్లు, మూత్రశాలలుపైన ఉన్న రేకులను తొలగించి స్లాబ్ నిర్మాణం చేపట్టారు. అలాగే, పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల కోసం తాగునీటి వసతిని కల్పించారు. పాఠశాల ప్రహరీ ముందు భాగం నుంచి మొదలుకొని.. పాఠశాలకు ఇరువైపులా కూలిపోయింది. కాగా, ఈ పాఠశాలకు వెళ్లేందుకు గతంలో సీసీ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టారు. అయితే, ఈ రోడ్డు చేపట్టినప్పటికీ ప్రహరీ కూలిపోయినా.. నిర్మాణం చేపట్టాలనే ఆలోచన లేకపోవడం గమనార్హం. దీంతో కూలిన పాఠశాల ప్రహరీ చూపరులను వెక్కిరిస్తోంది. ఈ విషయమై సంబంధిత అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పాఠశాల నిర్మాణ నిర్మాణ దశలో వేసిన కలర్‌లు ఉన్నాయి తప్ప.. కొత్తగా పాఠశాలకు రంగులు వేసి తీర్చిదిద్దకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన రూ.3లక్షల 90వేలల్లో కేవలం రూ.90 వేలు మంజూరు కావడం విశేషం. మిగతా రూ.3 లక్షలు మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికీ నిధులు మంజూరు చేయలేకపోవడంతో ప్రహరీ నిర్మాణం చేపట్టలేకపోతున్నారు. ప్రహరీ కూలిపోవడంతో గేట్లను కూడా ఉపాధ్యాయులు పక్కన పెట్టించారు తప్ప.. ప్రహరీ నిర్మాణానికి జిల్లా అధికారులు దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైనా నిధులు రాకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు అమ్మ ఆదర్శ పాఠశాలకు నిధులు మంజూరు చేయడంతో పాటు ప్రహరీకి కూడా నిధులు మంజూరు చేసి పాఠశాల చుట్టూ సత్వరమే ప్రహరీ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



● పాఠశాలలోకి వెళ్లేందుకు అప్పట్లో నిర్మించిన సీసీ రోడ్డు



● స్థానిక గృహాల పక్కన కూలిన ప్రహరీ



● మల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల

మార్కెట్లో భగభగలు!!

సలసలా కాగుతున్న వంట నూనెల ధరలు

● దిగుమతి సుంకం పెంచడంతో భారీగా పెరిగిన ధరలు
● పండుగలు, పెళ్లిళ్ల వేళ ధరల పోటు
● బెంబేలెత్తిపోతున్న మహిళలు, వినియోగదారులు



మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వంట నూనెలు

మద్నూర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): దిగుమతి సుంకం పెంచడంతో భారీగా పెరిగిన వంట నూనె ధరలతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. వంట నూనెల ధరలు ప్రస్తుతం మార్కెట్లో మండిపోతున్నాయి. రోజురోజుకు ధరలు పెరుగుతూ వినయోగదారులకు దడ పుట్టిస్తున్నాయి. పండుగలు శుభ కార్యాల వేల వంట నూనెల ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. గత నెల క్రితం లీటరు పామాయిల్ రూ.90 నుంచి రూ.95 ఉండగా, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.110 నుంచి రూ.115 ఉండగా.. ప్రస్తుతం పామాయిల్ రిటైల్ మార్కెట్‌లో లీటరు రూ.135లకు, సన్‌ఫ్లవర్ రూ.145లకు చేరింది. అంతేకాకుండా మన దేశీయ అవసరాలకు పాంఆయిల్, సన్‌ఫ్లవర్, నూనెలను ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న సంగతి తెలిసిందే!! ఈ క్రమంలో దేశీయంగా పామాయిల్ ధరలు, సాగు పెంచేందుకు గాను ఇటీవల కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఒకేసారి 20 శాతం పెంచింది. దీంతో ఒక్కసారిగా వంట నూనెల ధరలు భగ్గుమన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో వేరుశనగ, నూనె లీటరు ధర రూ.170 నుంచి 190 వరకు, ఆవ నూనె రూ.200నుంచి రూ.210 వరకు పూజలకు ఉపయోగించే దీపారాధన, నువ్వుల నూనె సైతం లీటరు రూ.150 వరకు పెరిగాయి. అంతేకాకుండా 15 లీటర్ల సన్ ఫ్లవర్ గత నెలలో రూ.1750 కాగా, ప్రస్తుతం రూ.2250లకు చేరింది. ప్రాంతాలను బట్టి రిటైల్ మార్కెట్‌లో లీటరుకు సుమారు రూ.5 అదనంగా భారం పడుతుండటంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రసుత్తం పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో నూనెలపై ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా మన దేశీయ అవసరాలకు ఇతర దేశాలన ఉంచి భారీగా దిగుమతి చేసుకోవడంతో ధరల పెరుగుదల నమోదవుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మన దేశంలో వంట నూనె, గింజల ఉత్పత్తి కేవలం 5 శాతమేనని, విదేశాల నుంచి దిగుమతి మిగతా 95శాతం దిగుమతి ఉండటంతో పాటు దిగుమతి సుంకాలు, లోకల్ రవాణా ఛార్జీలు, జీఎస్టీ వ్యాపారుల కమీషన్, రిటైలర్ లాభాల మార్జిన్‌లు అదనంగా ఉండటంతో ధరలు పెరుగుదలకు కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు.

ఆంధ్రజ్యోతి ఫోకస్



● పూర్తిస్థాయిలో పుస్తకాలు లేక ఖాళీగా ఉన్న అల్మారాలు

టీయూ లైబ్రరీలో పుస్తకాల కొరత

● పోటీ పరీక్షల పుస్తకాలను సైతం అందుబాటులో ఉంచాలని విద్యార్థుల డిమాండ్

డిచ్‌పల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో పోటీ పరీక్షల పుస్తకాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేక విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వం జాబ్ క్యాలండర్ ప్రకటించిన నేపథ్యంలో దానికి అనుగుణంగా పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. కానీ తెలంగాణ వర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో పుస్తకాలు అందుబాటులో లేక విద్యార్థులు బయట బుక్ స్టోర్‌ల నుంచి కొనుగోళ్లు చేస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వర్సిటీలో చదువుతున్న వారందరూ.. అధిక శాతం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులే. విద్యార్థులు పుస్తకాలు కొనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెంట్రల్ లైబ్రెరికి విశాలమైన భవనం ఉన్న అందులోని కొన్ని హాల్‌లను మూసి వేశారు. ప్రస్తుతం చదువుకోవడానికి రెండు హాల్స్ ఉన్న అవి విద్యార్థులకు సరిపోవడం లేదు. మూసి వుంచిన హాల్‌ను శుభ్రం చేసి అందుబాటులోకి తీసుకొస్తే విద్యార్థులకు సౌకార్యంగా ఉంటుందని విద్యార్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా వీసీ, రిజిస్ట్రార్‌లు స్పందించి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా లైబ్రరీ చుట్టు పక్కల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, పిచ్చి మొక్కలు పెరగడంతో తరచుగా లైబ్రరీలోకి పాములు, విషకీటకాలు వస్తున్నాయని, పరిసరాలను శుభ్రం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.



తెలంగాణ యూనివర్సిటీలోని సెంట్రల్ లైబ్రరీ



లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

: శీను నాయక్, టీయూ విద్యార్థి, డిచ్‌పల్లి



లైబ్రరీలో పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో లేక తీవ్రఇక్కట్లు పడుతున్నాం. ప్రభుత్వం జాబ్ క్యాలండర్ ప్రకటించినందున అందుకు సంబంధించిన పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. ఇప్పటికే ఈ విషయం చాలా సార్లు గత వీసీ, రిజిస్ట్రార్‌లకు తెలియడం జరిగింది. అయినా ఎలాంటి స్పందన లేదు. అలాగే లైబ్రరీలో సౌకర్యాలు మెరుగు పర్చాలి. లైబ్రెరియన్ విద్యార్థులకు సహకరించడం లేదు. పుస్తకాల గురించి అడిగితే తమ వద్ద అలాంటి ప్రస్తావన తేవద్దని, ఏదైనా ఉంటే వీసీ, రిజిస్ట్రార్‌ల వద్ద తేల్చుకోవాలని సూచించడం సరికాదు.

ఇంటర్ కాలేజీకి నోచుకోని డొంకేశ్వర్

జర దేఖో!!



● డొంకేశ్వర్ మండల కేంద్రం ప్రధాన ద్వారం

● పట్టించుకోని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు

డొంకేశ్వర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఎనిమిదేళ్ల నుంచి ఇంటర్ ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. గత ఎనిమిదేళ్లుగా కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.దానికి తోడు నూతనంగా మండల ఏర్పాటుతో ఆ ప్రతిపాదన కాస్త మరింత బలమైంది. మండల కేంద్రంలో కళాశాల అందుబాటులో లేక పక్క మండలాలకు వెళ్ళి చదువుకోలేక స్థానికంగా ప్రైవేటు కళాశాలల్లో చేరే స్తోమత లేక పదవ తరగతి పాసైన విద్యార్థులు కొందరు ఇంటర్ విద్యకు దూరమవుతున్నారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్త కళాశాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలో 13 గ్రామ పంచాయతీల్లో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఓ ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రక్కగా పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంటర్‌లో చేరేందుకు మండలంలో కళాశాల లేకపోవడంతో పేదవిద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ప్రైవేటు కళాశాలలో ఫీజులు చెల్లించే స్తోమత లేని విద్యార్థులు చదువుకు దూరంగా అవ్వాల్సిన దుస్థితి నెలకొంది.

● ప్రతీ ఏటా వందల్లో విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణత

2023-24విద్య సంవత్సరానికి సంబంధించిన మండల వ్యాప్తంగా పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విదాయర్థుల సంఖ్య గతంలో పోలిస్తే గణనీయంగా పెరిగింది. 2003 మార్చిలో జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షలకు మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రవేటు విద్యాలయాల నుంచి మొత్తం 166మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో అధిక శాతం విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారు. అధిక శాతం బాలికలే ఉన్నారు. ఉన్నత విద్య కోసం ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడ ప్రభుత్వ కళాశాలలు లేనందున ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అలాగే, పదవ తరగతి పూర్తి కాగానే ప్రతీ సంవత్సరం జిల్లాలోని వివిధ ప్రైవేటు కళాశాలకు వేలల్లో ఫీజులు చెల్లిస్తూ విద్యార్థులు చదువును సాగిస్తున్నారు. మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటు చేస్తే చదువుకోవడానికి సలువుగా ఉంటుందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కళాశాల ఏర్పాటు అయితే పేదవిద్యార్థులకు వరంగా ఉంటుంది. ప్రైవేటు కళాశాలల్లో వేలల్లో ఫీజులు చెల్లించి చదువుకునే పరిస్థితి నుంచి పేదవిద్యార్థులకు విముక్తి కలుగుతుంది. ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి సారించి మండల కేంద్రంలో ప్రభుత్వ జునియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్ కాలేజీ లేకపోవడంతో డ్రాపౌట్స్ పెరుగుతున్నాయి

: పోతుంటి సురేందర్, స్థానికుడు, డొంకేశ్వర్



విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మండల కేంద్రంలో ఇంటర్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎనిమిదేళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నాం. ఇంటర్ కాలేజీ ఏర్పాటు చేసినట్లయితే చుట్టు పక్కల గ్రామాల ఎస్సారెస్పీ ముంపు గ్రామాలు కాబట్టి కనీసం గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా లేని గ్రామాలు ఉన్నాయి. అధిక సంఖ్యలో బాలికలే ఉన్నందున చదువుకోవడానికి ఇబ్బంది పడుతుంది. ఇంటర్ కళాశాల లేనందున ప్రతీఏటా డ్రపౌట్స్ పెరుగుతున్నాయి.


టీటీడీలో శ్రీవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పోచారం

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పోచారం

బీర్కూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువుదీరిన కలి యుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శనివారం ప్రభుత్వ వ్యవ సాయ శాఖ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి దర్శిం చుకున్నారు. స్వామి వారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చన లు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహా అన్నదాన కార్యక్రమానికి పలు వురు భక్తులు విరాళాలు అందజేశారు. ఇదిలా ఉండగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో చేప పిల్లల విడుదల


బీర్కూర్ చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న దృశ్యం

బీర్కూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని చెరు వుల్లో శనివారం చేప పిల్లలను విడుదల చేశారు. బీర్కూర్ పరిధిలోని నాలుగు చెరువుల్లో చేప పిల్లల్ని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సత్యనారయణ, ఎఫ్‌డీవో డో లిసింగ్, జిల్లా డైరెక్టర్ సాయిలు, దామరం సొసైటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, పం చాయతీ కార్యదర్శి గంగారాం, హైమద్, గంగారాం, రాములు, వెంకటేష్, నాగ రాజు తదితరులు ఉన్నారు.

బావిలో స్నానానికి వెళ్లి
కాలు జారిపడి వ్యక్తి మృతి


ఎల్లయ్య యాదవ్ (ఫైల్)

రామారెడ్డి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రా మారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపేట్ గ్రా మానికి చెందిన ఓ వ్యక్తి బావిలో పడి మృతి చెందినట్లు ఏఎస్‌ఐ లచ్చిరాం తెలిపారు. ఈ సం ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నా యి. రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామానికి చెందిన బొల్లారం ఎల్లయ్య యాదవ్ (35) వ్యవ సాయ బావిలో స్నానాలకి వెళ్లి శుక్రవారం సా యంత్రం ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందినట్లు ఏఎస్‌ఐ లచ్చిరాం తెలిపా రు. శనివారం ఉదయం బావిలో నీటిపై తేలినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం కోసం కామారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. శనివారం మృతుడి భార్య బొల్లారపు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఏ ఎస్సై వివరించారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి పరామర్శ


ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కామారెడ్డి టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి ప ట్టణ బీఆర్‌ఎస్ నా యకుడు తూర్పు ప్ర భాకర్ తండ్రి తూ ర్పుమల్లేష్ ఇటీవల మరణించడంతో మా జీ ఎమ్మెల్యే గంప గోవ ర్ధన్ పరామర్శించారు. ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ ప్రేమ్‌కుమార్, కృష్ణ మూర్తి, బల్వంత్‌రావు, లక్ష్మీనారాయణ, హఫీజ్‌బేగ్, రాంచంద్రం, సుదర్శన్ తది తరులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు


పశువులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

పెద్దకొడప్‌గల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్లం గ్రామంలో శనివారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వెటర్నరీ ఓ ఎస్ సురేష్ తెలిపారు. పశువైద్య శిబిరంలో భాగంగా గ్రామంలో 149 ఆవులకు, 182 గేదెలకు గాలికుంటు నివారణ టీకా లు వేయడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు గానే బేగంపూర్ తండా ప రిధిలో 52 ఆవులకు, 66 గేదేలకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. మండల వ్యాప్తంగా పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించాలి

● ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ● భిక్కనూరు ఏఎంసీలో యంత్రాల పంపిణీ


భిక్కనూరు మార్కెట్ కమిటీలో యంత్రాలను అందజేస్తున్న షబ్బీర్‌అలీ


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాయకులు

భిక్కనూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వ సలహా దారు షబ్బీర్‌అలీ అన్నారు. శనివారం భిక్క నూరు మార్కెట్ కమిటీ ఆవరణలో విండోల కు తాటిపత్రిలు, జాలీ మిషన్లు, తేమను కొలి చే పరికరాలను షబ్బీర్‌అలీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధా న్యం కొనుగోలును వేగవంతం చేయాలని, రై తులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. అంతకు ముందు గ్రామానికి చెందిన సిద్ధాగౌడ్, నాగ భూషణంకు మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కా ర్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాత రాజు, గ్రం థాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పీసీ సీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, పార్టీ మండల అ ధ్యక్షుడు భీంరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ స్వామి, డీసీసీబీ డైరెక్టర్ సిద్దరాములు, విండో చైర్మన్ భూమయ్య, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, నాయకు లు ఎడ్ల రాజారెడ్డి, నర్సింహారెడ్డి, కిష్టాగౌడ్, సు దర్శన్, అంకం రాజు, సిద్దాగౌడ్, ఏఎంసీ డైరె క్టర్లు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

త్వరితగతిన తూకం వేయండి

పెద్దకొడప్‌గల్: మండలంలోని కాటేపల్లి గ్రామంలో చిన్న కొడప్‌గల్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసే తీరును చైర్మన్ నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మ న్ మాట్లాడుతూ రైతులు తేమ శాతం తగిన విధంగా ఉండేటట్లు ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే ధాన్యం త్వరగా తూకం వేయడం జరుగుతుందని తెలిపారు. ఇక సహ కార సంఘం సిబ్బంది ధాన్యం తూకాన్ని త్వ రితగతిన తూకం వేయాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యంను కొనుగోలు కేంద్రాల కు తీసుకవచ్చి అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక మంలో సీఈవో హన్మాగౌడ్, వైస్ చైర్మన్ గంగాగౌడ్, డైరెక్టర్లు పెంటన్న, గంగా రెడ్డి, సాయిలు, బాబు, నాయకులు మల్లప్ప పటేల్, రసూల్ పటేల్ రైతులు పాల్గొన్నారు.

త్రిలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు


త్రిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

నాగిరెడ్డిపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాస సందర్భంగా మండలంలో తాం డూర్ గ్రామంలో ఉన్న ఎంతో ప్రసిద్ధ పురాతన ఆలయమైన త్రిలింగేశ్వర ఆలయాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కుటుంబ సభ్యు లు శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తల్లిదండ్రులు రాజేశ్వర్‌రావు, వజ్ర మ్మలతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సంద ర్భంగా ఆలయలో దీపారాధన, దీపదానం, ఆ కాశ దీపారాధన తదితర కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తల్లిదం డ్రులను ఆలయ కమిటీ నిర్వాహకులు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు దత్తు, ఉ పాధ్యక్షులు సంగయ్య, మండల కాంగ్రెస్ నా యకులు రామచంద్రారెడ్డి, ఎల్లారెడ్డి సీఐ రవీం దర్ నాయక్, స్థానిక ఎస్సై మల్లారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ శిబిరానికి
తరలివెళ్లిన యువకులు


జుక్కల్ ఖండా నుంచి బయలుదేరిన కళాశాల యువకులు

మద్నూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థి శిబిరానికి జుక్కల్ ఖండా నుంచి 16 మంది స్వయం సేవకులు బయలుదేరి వెళ్లారు. రా ష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత వసంతంలోకి అడుగిడుతున్న సంద ర్భంగా భవిష్యత్తు భారతానికి స్వామి వివేకానందుని ఆకాంక్షలకు అ నుగుణంగా ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర కఠోరమైన సంక ల్పం గల యువతను అందించేందుకు ఇందూర్ విభాగ్ కళాశాల విద్యార్థుల శిబిరం నిజామాబాద్‌లో ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి జు క్కల్ ఖండా నుంచి 16 మంది స్వయం సేవకులు బయలుదేరి వె ళ్లారు. ఈ శిబిరం రెండు రోజుల పాటు జరగనుందని ఆదివారం సా యంత్రం శిబిరం ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

సొంత డబ్బులతో
రోడ్డు మరమ్మతు చేయిస్తానని హామీ

ఎల్లారెడ్డి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాతెల్లి గ్రామ శివారులో పంట పొలాలకు వెళ్లే రహదారిపై నీరు పారడంతో భారీ గుంతలతో రాకపోకలకు ఇబ్బంది అవుతుందని గ్రామస్థులు, కాం గ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుటుంబ సత్య నా రాయణ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి రోడ్డును పరిశీలించిన అనంత రం సొంత ఖర్చులతో సిమెంట్ పైప్‌లు వేయించి రోడ్డుపై నీరు పార కుండా రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా మరమ్మతులు చేయి స్తానని గ్రామస్థులకు హామీ నిచ్చారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెం కట్రాంరెడ్డి, నాయకులు సామెల్ శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, నాగరాజు, గం గాధర్, రాములు తదితరులు పాల్గొన్నారు.


రోడ్లను పరిశీలిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

● అసిస్టెంట్ కలెక్టర్ విక్టర్


దేమికలాన్‌లో బీఎల్‌వో సెంటర్‌ను తనిఖీ చేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

తాడ్వాయి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): 18 ఏళ్లు పూర్తయిన వారు ఓ టు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చని కామారెడ్డి జిల్లా అసిస్టెంట్ కలె క్టర్ విక్టర్ అన్నారు. శనివారం మండలంలోని తాడ్వాయి, దేమికలాన్, క న్కల్, కరడ్‌పల్లి గ్రామాలలో బీఎల్‌వోలు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ కా ర్యక్రమాన్ని తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో 9, 10వ తేదీల్లో ప్రత్యేక ఓటుహక్కు దరఖాస్తు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్నటువంటి బీఎల్‌వోలు 18 ఏళ్లు నిండిన వారిని ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలన్నారు. అనంతరం గ్రామాల్లోని బీఎల్‌వోలు మాట్లాడుతూ ఇప్పటి తాము చేస్తు న్న సేవలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందడం లేదని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం అదనపు కలెక్టర్ స్పందించి నిధులు వచ్చిన వెంటనే మీకు రావాల్సిన బకాయిలు ఇస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రహీముద్దీన్, ఆయా గ్రామాల కార్యదర్శులు అనిల్, కారోబార్లు శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అఖిల్‌రావు, సీఏ రాధిక ఆయా గ్రామాల అధికారు లు ఉన్నారు.


ఓటు దరఖాస్తు ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్ దశరథం

పెద్దకొడప్‌గల్: మండలంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల తహసీల్దార్ దశరథం సూచించారు. శనివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండి ఉన్నవారు ఓ టు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలనే ఉద్ధేశంతో ఈ కార్యక్రమాన్ని చేప ట్టడం జరిగిందని తెలిపారు. ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే వారు తమ ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో బూత్ లెవల్ అధి కారికి ఇచ్చినట్లయితే ఓటు హక్కుకు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం కూడా మండల, గ్రామాల వ్యాప్తంగా బూత్ లెవల్ అధికారులు ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ అంజయ్య, బీఎల్‌వో నిర్మల తది తరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేపట్టే సర్వేను బహిష్కరిస్తున్నాం

● రాష్ట్ర లబానా సమాజ్ అసోసియేషన్ అధ్యక్షుడు తాన్‌సింగ్‌నాయక్


సమావేశంలో మాట్లాడుతున్న తాన్‌సింగ్‌నాయక్

కామారెడ్డిటౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చే పట్టే సర్వేను బహిష్కరిస్తున్నామని రాష్ట్ర లబానా సమాజ్ అసోసియే షన్ అధ్యక్షుడు తాన్‌సింగ్ నాయక్ అన్నారు. శనివారం కామారెడ్డి జి ల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం చేపడుతున్న సర్వేలో లబానా అనే ఆప్షన్ ఎక్కడ లేదని కేవలం మ ధుర అని మాత్రమే ఉందన్నారు. మధుర అనేది ఖమ్మం జిల్లాలోని బేస్త వారికి చెందిన ఆప్షన్ అని దాని తో మాకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కాయితి,లాబానా లంబాడిలుగా పిలువబడే మాకు ఆ ఆప్షన్ ఇవ్వకపోవడం తగదన్నారు. గతంలో ఎన్నోసార్లు ఎస్టీ జాబితాలో తమను చేర్చాలని పోరాటం చేసి న స్పందించకపోవడంతో అనేక ఉద్యమాలు సైతం చేశామని అన్నారు. చెల్లప్ప కమిషన్ ఇచ్చిన నివేది కను అమలుసైతం చేయడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు సరైన ఆప్షన్ ఇచ్చేవరకు సర్వేను బహిష్కరిస్తున్నామని తెలిపారు.

ఘనంగా భగలాముఖి పీఠంలో అష్టమి పూజ


భగలాముఖి అమ్మవారి అలంకరణ

ఎల్లారెడ్డి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప ట్టణ కేంద్రంలో బీడీ వర్కర్స్ కాలనీలో ఆ ర్టీసీ బస్ డిపో పక్కన ఉన్న భగలాముఖి పీ ఠంలో శనివారం అమ్మ వారి జన్మ దినోత్సవా న్ని పురస్కరించుకుని అష్టమి పూజ నిర్వహిం చారు. పీఠం నిర్వాహ కులు క్రాంతి పటేల్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి వివిధ పండ్ల రసాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అ న్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి పటేల్ మా ట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే సమస్యలు పరిష్కారం అవుతా యని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భక్తులతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాలు, మండలాలకు చెందిన భక్తులు, స్థాని కులు సంతోష్, మరుమల్ల వెంకన్న, రేవంత్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో గో పూజోత్సవం


గోపూజోత్సవం నిర్వహిస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు

కామారెడ్డిటౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్, బజ రంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం గోపాష్టమి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో గోపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. గో ఆధారిత వ్యవసాయం, గోవు ఉ త్పత్తులు ప్రతీఒక్కరు వాడి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షుడు నిత్యానందం, ఉపాధ్య క్షుడు గంగారెడ్డి, విభాగ సంపర్క ప్రముఖ్ గోపాలకృష్ణ, ఆర్‌ఎస్‌ఎస్ ఇందూర్ విభాగ్ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీకాంత్‌రావు, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ వివేకానంద, అశోక్‌మంచాల, రాజు తదితరులు పాల్గొ న్నారు.

ఘనంగా ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన


విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

సదాశివనగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భూంపల్లిలో ఎల్లమ్మ నూతన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘ నంగా ప్రారంభించారు. శనివారం ఉదయం మంగళ హారతులతో విగ్రహాల ఊరేగింపు, ప్రాణప్రతిష్ఠ, అభిషేకాలు నిర్వహించి కుంకుమార్చనలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమం ఐదు రోజుల పాటు కొనసాగుతుందని ఆలయ ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

వీరాంజనేయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

మాచారెడ్డి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని గజ్యా నాయక్‌తండా చౌరస్తాలో గల శ్రీ వీరాంజనేయ, వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అర్చనలు, అభిషే కాలు వంటి పూజలు చేశారు.

తరతరాల సంపద కౌలాస్‌కోట

(5వ పేజీ తరువాయి)

శోచనీయం. గత ప్రభుత్వం కోట మరమ్మతుల కోసం రూ.50 లక్షల నిధు లను మంజూరు చేయించినప్పటికీ తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేప ట్టారు. కోట ప్రధాన ద్వారం, వెనుక రెండో ద్వారం వద్ద నామమాత్రపు పను లు చేసి పురావస్తు శాఖ చేతులు ఎత్తి వేసింది. ప్రస్తుతం కోటలో ఎలాంటి పర్య వేక్షణ లేకపోవడంతో ముళ్ల పొదలతో కారడివిలా మారిపోయింది. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే కౌలాస్‌కోట పూర్తిగా ధ్వంసమయ్యే పరిస్థితి నెలకొంటుంది. కౌలాస్‌కోటలోని అద్భుతమైన కళా సంపద, ఇనుము సంపద ఉన్నందున వా టిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన మారుమూల ప్రాం తంలో ఉన్న కౌలాస్‌కోట చేసుకున్న దురదృష్టకరమని జిల్లాకు సమీపంలో ఉం టే ఖిల్లాను ఇప్పటివరకు పర్యాటక కేంద్రంగా మార్చేవారని ప్రజలు భావి స్తున్నారు.

కోటపైనే రిపబ్లిక్ డే వేడుకలు

గత అసెంబ్లీ ఎన్నికల్లో జుక్కల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన కాం గ్రెస్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కౌలాస్ కోటపై ప్రత్యేక దృష్టి సారించి నట్లు తెలుస్తోంది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కౌలాస్ కోటపై నిర్వహిం చాలని ఎమ్మెల్యే నిర్ణయించారు. దీంతో గత రిపబ్లిక్ డే వేడుకలను ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు కోట వద్దే నిర్వహించారు. కోట వద్ద జాతీయ పతకాన్ని ఆవి ష్కరించి వేడుకలు చేపట్టారు. ఇందులో భాగంగా కోట ప్రధాన ద్వారం పరి సర ప్రాంతాలను అభివృద్ధి చేశారు. స్కాట్లండ్ విదేశీ పర్యటనలో రాష్ట్ర పర్యా టకశాఖ, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా స్కాట్లండ్‌లోని ఎడిన్‌బర్గ్ కోటను పరిశీ లించారు. ఈ కోట మాదిరిగా కౌలాస్ కోటను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మంత్రితో చర్చించారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	- లక్కీ భాస్కర్
దర్శన్	- అప్పుడో ఇప్పుడో ఎప్పుడో
ప్రియా 35	- అమరన్
ప్రియా 70	- క

బాన్సువాడ

మహేశ్వరి	- లక్కీ భాస్కర్
వెంకటేశ్వర	- అమరన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	160	200	220
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

